వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 27
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
అక్టోబర్ 09, 2024
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## ఘనంగా తౌటం సంతోష్ జన్మదిన వేడుకలు



8లో..



2లో..

# కొలువుల జాతర

- డీఎస్సీ-2024కి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు
- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన కలెక్టర్



8లో..

## నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



8లో..

## పత్తి కొనుగోళ్లు ప్రారంభించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష



## నగర ప్రజలకు మేయర్ శుభాకాంక్షలు



వరంగల్ మహా నగర ఆడపడుచులు అందరికీ నగర మేయర్ గుండు సుధారాణి సద్దుల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరూ పండగని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోవాలని మేయర్ ఈ సందర్భంగా కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటేలా బతుకమ్మ వేడుకలను అట్టహాసంగా నిర్వహిస్తున్నదని మేయర్ తెలిపారు. – వరంగల్ వాయిస్, వరంగల్

# పూల పండుగకు వేళాయె..

- రేపే సద్దుల బతుకమ్మ
- ముస్తాబవుతున్న వేదికలు
- ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ఆటపాటలతో అలరించనున్న మహిళలు
- ప్రత్యేక నైవేద్యాలు సిద్ధం

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగ సంబురాల్లో చివరి ఘట్టానికి వేళైంది. గురువారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు ఊరూ, వాడ సిద్దమవుతోంది. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన వేడుకలు చివరి రోజు సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. మహిళలు ఓక్కో రోజు ఒక్కో పేరుతో పిలుస్తూ ఎనిమిది రోజుల పాటు నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా మహిళలంతా బతుకమ్మ సంబురాల్లో మునిగితేలుతున్నారు. ఇక చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు సందడి మామూలుగా ఉండదు. ఎనిమిది రోజుల పూల పండుగ ఒక ఎత్తైతే చివరగా జరుపుకునే సద్దుల బతుకమ్మది మరో ఎత్తు. పల్లె, పట్టణం, ఊరు, వాడ అంతా పూల వనంలా మారనున్నాయి. తంగేడు, గునుగు, బంతి, చామంతి, మందారం, గుమ్మడి తీరొక్క పూలతో బతుకమ్మను ఏడు వరుసలుగా పేర్చడం అయ్యాక.. పైన పసుపుతో చేసిన గౌరమ్మను పెట్టి పూజిస్తారు. అమ్మవారికి సత్తుపిండి, పెరుగన్నం, పులిహోర, మలీద ముద్దలు, కొబ్బరన్నం, నువ్వులన్నం నైవేద్యంగా సమర్పిస్తారు. ఊరంతా ఒక్క చోటుకు చేరి అక్కడే బతుకమ్మలు పెట్టి ఆటపాటలతో అలరిస్తారు. మహిళలు ఉయ్యాల పాటలతో పరిసరాలు మారుమోగుతాయి. అనంతరం బతుకమ్మను గంగమ్మ ఒడిలో జారవిడుస్తారు. ఆ తర్వాత ఆడపడుచులంతా దేవికి సమర్పించిన నైవేద్యాన్ని ఒకరికొకరు తినిపించుకుంటారు. దీంతో తొమ్మిది రోజుల పాటు సాగిన బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి. - వరంగల్ వాయిస్, వరంగల్



వివరాలు2లో..

# పూల పండుగకు వేళాయే..



- రేపే సద్దుల బతుకమ్మ
- ముస్తాబవుతున్న వేదికలు
- ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ఆటపాటలతో అలచించనున్న మహిళలు
- ప్రత్యేక నైవేద్యాలు సిద్ధం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టం సద్దుల బతుకమ్మ. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని తాకనున్నాయి. గురువారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు అధికార యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. పూలను దైవంగా ఆరాధించే పండుగే బతుకమ్మ. దేశమంతా నవరాత్రుల సంబురాలు ప్రారంభమయ్యే రోజుకు ఒక రోజు ముందు తెలంగాణలో బతుకమ్మ సంబురాలు మొదలవుతాయి. అమావాస్య రోజు నుంచి తొమ్మిది రోజుల పాటు మహిళా లోకం ఎంతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేల ఈ పండుగ జరుపుకుంటారు. అక్టోబర్ 2న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమైన ఉత్సవాలు 10వ తేదీ గురువారం సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. ఈ ఎనిమిది రోజులపాటు మహిళలు చిన్నా, పెద్ద, ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా బతుకమ్మ పాటలతో ఆడి, పాడి ఆటపాటలతో అలరించారు.

### అంతా ఒక్కటై..

తెలంగాణ వ్యాప్తంగా ప్రతి జిల్లా, ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా జరుపుకునే బతుకమ్మను ఎనిమిది రోజుల పాటు కన్నుల పండువగా జరుపుకున్నారు. చిన్నా, పెద్దా అంతా రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ పండగ వేళ ప్రతీ ఇల్లు ఆడపడుచులు, చిన్నారుల చిరునవ్వులు, బంధుమిత్రులతో కోలాహలంగా ఉంటుంది. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో గౌరీ దేవిని రోజుకో రూపంతో కొలుస్తారు. రేపు తొమ్మిదో రోజు అంటే చివరి రోజు. ఈ రోజున అమ్మవారిని సద్దుల బతుకమ్మగా అభివర్ణిస్తారు. చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది.

### పూల సంబురం..

వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి, సీతజడలు వంటి పూలతో రోడ్లు పూలవనంలా మారాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు నేడు సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా పువ్వులను పూజించే పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తెలంగాణ ఆడపిల్లలందరూ అత్యంత సంతోషంగా జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రాంతానికే సొంతమైన పండుగ.

### తీరొక్క పూలతో..

సద్దుల బతుకమ్మ నాడు తంగేడు, గునుగు, కట్ల, చేమంతి, బంతి, మల్లె, మొల్ల, మొగలి, సంపెంగ, కలువ, తామర వంటి పూలతో బంగారు బతుకమ్మను పేర్చి సాంప్రదాయబద్ధంగా గౌరమ్మను పూజిస్తారు. రాగిపళ్ళెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి, మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ చాలా అందంగా బతుకమ్మను పేరుస్తారు. దానిపై పసుపుతో గౌరమ్మను తయారు చేసి పెడతారు. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు 9 దొంతరలుగా బతుకమ్మను పేర్చి, అంతా ఒకచోట చేరి ఆడి పాడి బతుకమ్మలను గంగమ్మలో నిమజ్జనం చేస్తారు. కులాలకు అతీతంగా, పేద ధనిక తారతమ్యం లేకుండా, చిన్న పెద్ద అందరూ కలిసి ఘనంగా జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ పండుగ.

### సద్దుల బతుకమ్మ ప్రత్యేకతలు..

చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు సందడి మామూలుగా ఉండదు.. పల్లె, పట్టణాలు సంబరాలతో హోరెత్తిస్తారు. సాయంకాలం ఊరంతా బతుకమ్మలను ఒక చోట చేర్చి.. వాటిని మధ్యలో పెట్టి.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్కజాములాయే చందమామ.. అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు వేస్తారు. రంగు రంగుల పూతలో పేర్చిన బతుకమ్మలతో ఊరు, వాడలన్నీ పూత వనాలుగా మారనున్నాయి. చెరువు గట్లన్నీ ఆనందంతో ఉప్పొంగుతాయి. పల్లె, పట్నమని తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకుంటారు.

### రెండు బతుకమ్మలు..

బతుకమ్మని సాగనంపడానికి ఆడబిడ్డలంతా అత్తింటినుంచి పుట్టింటికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పొద్దు పొడవకముందే ఇల్లు, వాకిలి సర్దుకుని పట్టు బట్టలతో అందంగా ముస్తాబవుతారు. అన్నదమ్ములు తెచ్చిన గునుగు, గుమ్మడి, తంగేడు, సీతజడ, చామంతి, గోరింట పూలతో బతుకమ్మను పేర్చుతారు. అయితే తొలిరోజైన ఎంగిలి పూల బతుకమ్మ, చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు రెండు బతుకమ్మలను పేరుస్తారు. పెద్ద బతుకమ్మను తల్లిగా, చిన్న బతుకమ్మను కూతురుగా భావించి పాటలు పాడుతూ సాగనంపుతారు.

### ప్రత్యేక నైవేద్యాలు..

సద్దుల బతుకమ్మ నాడు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సిద్ధం చేస్తారు. సత్తుపిండి, పల్లి పిండి, కొబ్బరి పిండి, నువ్వుల పిండి, పెరుగన్నం, పులిహోర, మలీద ముద్దలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఆటపాటలతో బతుకమ్మ తల్లి గంగమ్మ ఒడికి చేర్చిన తర్వాత వారు తీసుకొచ్చిన నైవేద్యాన్ని ఒకరికొకరు తినిపించుకుంటూ భక్తి పారవశ్యంతో మునిగితలేతారు. దీంతో తొమ్మది రోజుల పాటు సాగిన బతుకమ్మ ఉత్సవాలు ముగుస్తాయి.



## వృద్ధులతో బతుకమ్మ సంబురం

### అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బుధవారం హనుమకొండ కేయూ సమీపంలోని లార్డ్ వృద్దుల ఆశ్రమంలో నిర్వహకులు నరేష్ ఆధ్వర్యంలో వృద్దుల మధ్య బతుకమ్మ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి లయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు. అనంతరం వృద్ధులకు కొత్త దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్ర పండుగ అని, తెలంగాణ సంస్కృతిని ప్రతిబించేలా మన ఆత్మగౌరవాన్ని పెంచేలా వేడుకలు సాగు తాయన్నారు. అందుకే వివిధ దేశాలలో సైతం బతుకమ్మ పండుగను జరుపు కుంటారన్నారు. ప్రతి పండుగలో దేవుడిని పూలతో అలంకరిస్తారని ఒక్క బతుకమ్మ పండుగ మాత్రమే ప్రకృతిలోని పూలనే అమ్మవారిగా కొలుస్తారని అది ఈ పండుగ గొప్పతదనం అని అన్నారు. తొమ్మిది రోజులు సాగే ఈ పండుగ మహిళలకు ఎంతో ప్రీతి కరం అన్నారు. పసుపుతో తయారు చేసిన గౌరమ్మ అందరి పసుపు కుంకుమలను కాపాడుతుందని తెలంగాణ మహిళల నమ్మకమన్నారు. ఇలాంటి గొప్ప పండుగను అనాథ వృద్దుల ఆశ్రమంలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పండుగ అంటే మనం మాత్రమే సంతోషంగా ఉండటం కాదని పదిమందిని సంతోష పెట్టడమే నిజమైన పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, సరిత, రజిని, వృద్దులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొలువుల జాతర

- డీఎస్సీ-2024కి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు
- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన కలెక్టర్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** డీఎస్సీ–2024లో ఎంపికైన అభ్యర్థులకు బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. ఈ సభలో పాల్గొనేందుకు కలెక్టరేట్ నుంచి బయలు దేరిన ఆరు బస్సులకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 263 మంది డీఎస్సీలో ఎంపికయ్యారని తెలిపారు. వీరంతా ఎల్ బి స్టేడియంలో జరిగే సభకు హాజరై సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకోనున్నారన్నారు. వీరంతా తిరిగి సురక్షితంగా వరంగల్ చేరుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి ఆర్టీసీ బస్సులో మండల విద్యా శాఖ అధికారి పర్యవేక్షణలో ఏఎన్ఎం, పోలీస్, డ్రైవర్, సీఆర్ పీ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### హనుమకొండలో..

హనుమకొండ జిల్లా నుంచి డీఎస్సీ–2024లో ఎంపికైన 169 మంది అభ్యర్థులు నియమాక పత్రాలను తీసుకునేందుకు బుధవారం నాలుగు ఆర్టీసీ బస్సుల్లో ఎల్బీ స్టేడియం తరలి వెళ్లారు. వీరి బస్సులకు అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసంతి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దసరా ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం దసరా ఉత్సవాల ఏర్పాట్లపై చిన్న వడ్డేపల్లి చెరువు( పద్మనగర్ ) ప్రాంతంలో జరుగుతున్న పనులను దసరా ఉత్సవ సమితి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. బతుకమ్మ, దసరా ఉత్సవాలకు కావాల్సిన పనుల గురించి ఉన్నతాధికారులకు తెలియజేసి ఎలాంటి ఇబ్బంది లేకుండా లైటింగ్, సౌండ్ సిస్టం, చెత్తాచెదారం లేకుండా మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ భయ్యా స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజకుమార్, సీనియర్ ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, రాచర్ల శ్రీనివాస్, ఓం ప్రకాష్ కొలారియా, మార్త ఆంజనేయులు, గోరంటల మనోహర్, చిలువేరు థామస్, సిందం చంద్రశేఖర్, గుర్రపు సత్యనారాయణ, తోట బాలరాజు, పెండ్యాల సోను, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి జయరాజు చేయూత




**వరంగల్ వాయిస్, కాజీపేట :** మడికొండ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజు, ప్రతి పండుగకు ప్రతినెల ఒక కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు ఇవ్వడం ఆనవాయితీ. అదేవిధంగా బతుకమ్మ పండుగ, దసరా పండగ పురస్కరించుకొని ఒక బీద కుటుంబమైన గుడి కందుల మనస్విత (ప్రమాదంలో కాలు విరిగిపోయింది) తండ్రి భాస్కర్ మడికొండ (ఎస్బీఐ గల్లీ) వయసు 11 సంవత్సరాలు నాలుగో తరగతి చదువుతుంది. వారికి బుధవారం నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఇప్పటివరకు దాదాపుగా జయరాజు వంద మందికి పైగా సాయం అందించారు. పండుగ తను చేసుకోవడం కంటే బీదవారికి సహాయం చేసి వారు ఆనంద పడుతుంటే తనకు చాలా సంతోషంగా ఉంటుందని చెబుతుంటాడు. అదేవిధంగా ఒకరికొకరు సహాయం చేసుకుంటే బీదరికం కొంచమైనా తగ్గుతుందని తన అభిప్రాయాన్ని తెలిపారు.

## కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణంలోని జూవైనల్ హోమ్, ఇందిరానగర్, హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ సెంటర్, ఏబీసీ సెంటర్లను బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూవైనల్ హోంలో ఉన్న అనాథ పిల్లలు, ఇంటి నుంచి పారిపోయినవారు, మాదక ద్రవ్యాలకు బానిసలైన పిల్లలు, చిన్న చిన్న కేసులలో ఉన్న బాల నేరస్తులు (11) మంది పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హోం నుంచి బయటకు వెళ్లిన తర్వాత సమాజంలో ఎలా ఉండాలనే విషయంపై పిల్లలకు అన్ని విధాల చైతన్యపరిచి, వృత్తి, విద్య కోర్సులలో శిక్షణ ఇవ్వాలని సూపరిండెంట్ కృష్ణవేణి, సునీల్ బాబును ఆదేశించారు. మున్సిపల్ పరిధి శనిగపురం ఒకటవ వార్డులో ఉన్న (ఏబీసీ) ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్, సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరానగర్ లోని హెల్త్ సబ్ సెంటర్, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని ఆదేశించారు. శ్యామ్, మ్యామ్ పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ, ఆశ, ఏఎన్ఎం, ఆరోగ్య సిబ్బంది కలిసి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్, సునీల్ బాబు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# విప్లవ ధృవతార చేగువేరా

### ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు స్టాలిన్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** సామ్రాజ్యవాదుల గుండెల్లో దడ పుట్టించిన విప్లవ ధృవతార చేగువేరా అని, ఆయన ఉద్యమ పోరాట స్ఫూర్తితో నేటి విద్య, ఉపాధి, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ఏ స్టాలిన్ పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ శివనగర్ లోని తమ్మెర భవన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో చేగువేరా 57వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చేగువేరా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఏ స్టాలిన్ మాట్లాడుతూ 1928 జూన్ 14న అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా వైద్య, ఇంజినీరింగ్ విద్యలను అభ్యసించి ఆనాటి కాలంలో లాటిన్ అమెరికా సామ్రాజ్య వాదం ప్రజలపై చేస్తున్న దుశ్చర్యలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన వీరుడని, క్యూబా స్వాతంత్ర్య ఉద్యమంలో ఫెడల్ కాస్ట్రోతో పాల్గొని ఆ దేశానికి స్వాతంత్ర్యం రావడంలో ముఖ్య పాత్ర పోషించి ఆ దేశానికి మంత్రి అయ్యారని తెలిపారు. బొలివియా దేశ స్వాతంత్ర్య కోసం క్యూబాలో మంత్రి పదవిని త్యాగం చేసి బొలివియా దేశం కోసం అమెరికా సామ్రాజ్యంపై అసమాన పోరాటం చేశారని పేర్కొన్నారు. ప్రవహించే ఉత్తేజం చేగువేరా అని, అతన్ని క్యూబా విప్లవానికో, బోలీవియా పోరాటానికో పరిమితం చేసి చూడలేమని, అతని కృషి విప్లవాల చరిత్రలో ఒక ఘట్టం కాదు అది వర్తమానానికీ, భవిష్యత్తులోకి ప్రవహించే ఉత్తేజమని కొనియాడారు. చేగువేరా ఉద్యమ పోరాట పటిమకు భయపడిన అమెరికా సామ్రాజ్య వాదులు దొంగ దెబ్బతో 1967 అక్టోబర్ 9న చేగువేరాను చంపడం జరిగిందన్నారు. చనిపోయిన చేగువేరా మృతదేహం దగ్గరకు వెళ్లి చూడడానికి అమెరికా సైన్యానికి చెమటలు పట్టాయని, చే చనిపోయి కూడా అమెరికాను ఒకరోజు పాటు భయపెట్టాడని, అంతటి పోరాట చరిత్ర కలిగిన మహోన్నత వ్యక్తి చేగువేరా అని అన్నారు. ఆయన స్ఫూర్తితో దేశంలో ఉన్న అసమానతలపై, అకలి లేని, పేదరికం లేని, అత్యాచారాలు లేని సమాజం కోసం పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్సంపెల్లి సాగర్, నాయకులు మేకల అభిరామ్, రాకేష్, శివ, యాకూబ్, ఆఫీస్ ఇంచార్జి వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి శంకర మఠంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శృంగేరి శంకర మఠం వరంగల్‌లో శారద శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఏడో రోజు మూలా నక్షత్రం సరస్వతీ పూజ ఉదయం 8 గంటల నుంచి గురు ప్రార్థన గోపూజ సరస్వతి కలశ స్థాపన పూజ హోమం మధ్యాహ్నం 12:30 కు పూర్ణాహుతి నిర్వహించారు. సరస్వతీ కంకణ ధారణ ఉదయం 8 గంటల నుంచి సంకల్పాలు 11 గంటలకు శారదా అమ్మవారికి విశేష పూజ 12:40కి మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ నారాయణ సేవ నిర్వహించారు. మధ్యాహ్నం 2:30 తర్వాత అక్షరాభ్యాసాలు, సాయంత్రం కార్యక్రమాలు ఐదున్నర నుంచి సామూహికంగా ముత్తైదువులతో లక్ష కుంకుమార్చన నిర్వహించారు. 6:30 నుంచి దేవీ భాగవతం ప్రవచనం అన్నావజ్జల సోమశేఖర్ శర్మ చేత, రాత్రి 8 గంటలకు మహా మంగళహారతి తీర్థప్రసాద వితరణ తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## కొండా మురళీని కలిసిన తూర్పు కోట దసరా ఉత్సవ కమిటీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఖిలా వరంగల్‌లో శనివారం జరిగే దసరా ఉత్సవాలకు రావాలని తూర్పు కోట దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ను కలిసి ఉత్సవ కమిటీ నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తూర్పు కోట అఖిల పక్షం ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ వేసుకొని ఏర్పాట్లు చేస్తున్నామని తప్పకుండా ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నాయకులను ఉద్దేశించి కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ తప్పకుండా హాజరవుతానని, ఆలాగే డివిజన్ అభివృద్ధి కోసం, దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని, దసరా తరువాత ఒకరోజు డివిజన్ పర్యటన చేస్తానని మాట ఇచ్చారు. అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బోగి సురేష్ ను శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను, బీజేపీ నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావును ఆలాగే నూతనంగా సీఐగా బాధ్యతలు తీసుకున్న మిల్స్ కాలనీ సీఐ వెంకట్ రత్నంలను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బోగి సురేష్, కమిటీ సభ్యులు బోయిని దూడయ్య, వీరన్న, కందిమల్ల మహేష్, నంద్రే అమర్, ధర్మరాజు, శ్రీధర్ రెడ్డి, ఏసీరెడ్డి రమేష్, బంగారి శ్రీనివాస్, నవీన్, రమేష్, జగదీశ్, ఉమేష్, కిరణ్, కర్ణాకర్, ఐలయ్య, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు లారీ ఢీకొని వ్యక్తి మృతి

### అనాథలైన ముగ్గురు చిన్నారులు

### రోడ్డుపై బంధువుల ఆందోళన



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండల కేంద్రమైన తాడిచెర్ల ఓపెన్ కాస్ట్ నుంచి నిత్యం బొగ్గు రవాణా చేస్తున్న వందలాది లారీలు అతివేగం, ఓవర్ లోడ్ తో వెళ్లడం ద్వారా రోడ్లు ధ్వంసం అవడమే కాకుండా, మనుషులు, మూగజీవాల ప్రాణాలు సైతం గాల్లో కలుస్తున్నాయి. అయినా అధికారులు స్పందించడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బొగ్గు టిప్పర్ల వేగానికి గతంలో మల్లారం, తాడిచెర్ల, రావుపల్లి గ్రామాల్లో పదుల సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత పడి చనిపోగా తాజాగా మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో తాడిచెర్ల నుంచి కొయ్యూరు వైపు వెళ్తున్న బొగ్గు లారీ అధిక వేగంతో మల్లారం ఊరచెరువు వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో గొడిసెల శ్రీకాంత్ (35) అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. మృతుని స్వగ్రామం పెద్దపల్లి జిల్లా పెంచికల్ పేట గ్రామం కాగా, అతను తాడిచెర్ల ఏఎమ్మార్ కంపెనీలో గత మూడేళ్లుగా సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ తాడిచెర్లలో నివాసం ఉంటున్నాడు. మంగళవారం విధులు ముగించుకొని అత్త గారి ఇల్లు అయిన చిన్నతూండ్ల గ్రామానికి వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న శ్రీకాంత్ మృతితో అతని భార్య, ఐదేళ్ల లోపు ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి న్యాయం చేయాలని బుధవారం మృతదేహంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తాడిచెర్ల-కొయ్యూరు ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టి, బైఠాయించారు. కాటారం సీఐ నాగేశ్వర రావు, కొయ్యూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన బొగ్గు లారీ డ్రైవర్ కొంత దూరం వెళ్లి మంథని సమీపంలో లారీని వదిలి పారిపోయినట్టు ప్రాథమిక సమాచారం.

# పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ప్రతి ఒక్క సిబ్బంది వారికి కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు స్టేషన్ రికార్డులను, పరిసరాలను తనిఖీ చేశారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ విధానాన్ని పరిశీలించారు. ఎస్ హెచ్ఓ, సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సస్పెక్ట్, హిస్టరీ షీటర్ల కదలికలను చెక్ చేయాలని, యాక్టివ్ గా ఉన్నటువంటి వారందరూ ఎలాంటి కార్యకలాపాలు చేస్తున్నారో చెక్ చేయాలన్నారు. అలవాటుపడిన నేరస్తుల షీట్ ఓపెనింగ్ కోసం ప్రపోజల్స్ పంపాలని ఎస్ హెచ్ఓకు సూచించారు. దీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఎన్ బీడబ్ల్యూలు త్వరగా ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా ప్రత్యేక టీం ఏర్పాటు చేసి ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతయుతంగా నిర్వర్తించాలని సూచించారు. తరచూ జరుగుతున్న సైబర్ నేరాల గురించి ఆయా గ్రామాలలో, కాలనీలలో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా ప్రజను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో ఎక్కువగా విద్యావంతులే ఉంటున్నారని, అత్యాశకు పోయి అనవసర లింక్ లు ఓపెన్ చేయకూడదని, ఆన్ లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లైతే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ https://cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లాలో డ్రగ్ నిర్మూలనకు జిల్లా పోలీసు శాఖ తరపున ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్లు ఉన్న, అక్రమ రవాణా చేసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. సీఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్సై సతీష్ ఉన్నారు.

## అమ్మవారికి నన్నపునేని ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, శివనగర్ :** వరంగల్ శివనగర్ లో తెలంగాణ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలకు కమిటీ ఆహ్వానం మేరకు అన్నదానం, ప్రత్యేక పూజ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్షం సురేష్(కిట్టు ), కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఓం దుర్గేశ్వరి దేవి ఉత్సవ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా మంగళవారం లక్ష్మీదేవి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు ఓం దుర్గశ్వరి దేవి ఉత్సవ మండలి ముఖ్య సలహా దారులు ఆడెపు నర్సయ్య జానకి దంపతులు, వారి కుమారుడు ఆడెపు రాజ్ కుమార్ సుష్మ దంపతులు నిర్వహించారు. పూజ అనంతరం ఆడెపు నర్సయ్య జానకి దంపతులను వేద మంత్ర ఉచ్చరణతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓం దుర్గశ్వరి దేవి ఉత్సవ మండలి అధ్యక్షుడు కటకం విజయ్ కుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నర్సంపేట్ రోడ్డులోని శ్రీ కనకదుర్గ మాత దేవాలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు భాగంగా ఏడవ రోజు అమ్మవారు సరస్వతి మాత అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చింది. చండీ హెూమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రకాష్ ప్రారంభించారు. భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులందరికీ చివరి వరకు అన్న ప్రసాద కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సింగిరికొండ వెంకటేశ్వర్లు, సర్వర్యా సురేష్ కుమార్, కొప్పుల సరోజన, కొంక వెంకటేశ్వరరావు, పప్పు వేణు, జంగం ప్రభాకర్, గూడ శారద, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** మండలంలోని గుడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార కార్ర్యమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు హాజరయ్యారు. దామెర ఫ్లై ఓవర్ ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్ నుంచి గుడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు ఆత్మకూరు, దామెర, హసన్ పర్తి మండలాల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.

## కీర్తి మెడికల్ 24వ శాఖ ప్రారంభం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రెండు తెలుగు రాష్ట్రాలలో ఇప్పటికే 23 శాఖలు ప్రారంభించిన 'కీర్తి మెడికల్స్ హన్మకొండలో క24వ శాఖను బుధవారం ప్రారంభించింది. త్యాయనిక సౌకర్యాలతో వేలాది రకాల మందులతో ఫార్మసి రంగంలో ప్రత్యేకతను కలిగి ఉన్న 'కీర్తి మెడికల్స్'ను రెండవ పెద్ద నగరమైన ఓరుగల్లులో ప్రారంభించటం విశేషం. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరక్టర్ లోకిరెడ్డి తిరుపతి రెడ్డి, డైరక్టర్ వెంకటేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ విశేషమైన అనుభవం, అన్ని అర్హతలు గల వ్యక్తులతో 35 వేల రకాల మందులతో నిర్వహించనున్నామన్నారు. 24 గంటలసేవలే కాకుండా డోర్ డెలివరీ, ప్రత్యేకంగా గ్రామాలకు డోర్ డెలివరి కల్పిస్తున్నట్లు తెలిపారు. జనరల్, సర్జికల్, బేబి కేర్ మొత్తం మూడు ఫ్లోర్లలో వేర్వేరు విభాగాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. 70 మంచి సిబ్బంది సేవలందిస్తారని వెల్లడించారు. ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ వచ్చిన కస్టమర్ ఎక్కడికి వెళ్లకుండా ఉండాలనేదే తమ లక్ష్యమన్నారు. 'కీర్తి మెడికల్స్ సర్టికల్స్ 24వ శాఖను వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యానారయణ ప్రారంఖంచారు. హనుమకొండలో ఇంత భారీస్థాయిలో ప్రారంభించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అనిల్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగెం మండలానికి చెందిన నిరుపేద విద్యార్థి బొమ్మగాని నాగ రుత్విక్ గౌడ్ కు స్టడీ మెటీరియల్ నిమిత్తం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్లా మహేందర్, సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డి రూ.10,000 చెక్కును అందజేశారు. వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాథశ్రమంలో జరిగిన కార్యక్రమంలో మహేందర్ మాట్లాడుతూ అనారోగ్యంతో నాగ రుత్విక్ తండ్రి వినోద్ కుమార్ మరణించడంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని తెలుసుకున్న ఫౌండేషన్ విద్యార్థికి చేయూతనిచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు ఉదయశ్రీ ప్రభాకర్, కూరపాటి రమేష్, ప్రభాకర్, స్వరూప, బుచ్చయ్య, ప్రకాశ్ పాల్గొన్నారు.

## యోగాభ్యాసం అందరికీ అనివార్యం



**వరంగల్ వాయిస్, బచ్చన్నపేట :** ఆరోగ్యాన్ని కోరుకునే స్త్రీ పురుషులందరూ యోగాభ్యాసం అనివార్యంగా అభ్యసించాలని యోగా గురూజీ నారాయణస్వామి అన్నారు. బచ్చన్నపేట మండలం కోడవటూరు దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ శిబిరంలో వారం రోజుల పాటు ఆయన శిక్షణ ఇచ్చారు. బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాభ్యాసం పట్ల ఆసక్తి చూపాలని కోరారు. యోగా అభ్యాసం చేయడం వల్ల లభించే లాభాలతో పాటు ఆరోగ్యంగా ఉండగలమనే దానికి అనేక విషయాలను ఆయన వివరించారు. యోగాభ్యాసం చేయడం వల్ల విద్యార్థులకు చదువుల పట్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుదల తదితర ఉపయోగాలు ఉంటాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సూర్య నమస్కారం చేయడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. యాదాద్రి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో "మహర్షి పతాంజలి సనాతన యోగా, వేదాంత ప్రచార సమితి" స్థాపించి ప్రజలు కోరిన చోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవసరార్థులు తమ ఆశ్రమానికి ఎల్లవేళలా ఆహ్వానితులేనని ఆయన తెలిపారు. వారం రోజుల పాటు జరిగిన ఈ శిబిరంలో పాల్గొని లబ్ధి పొందిన యువకులు ఆరోగ్యంగా ఉండి ఐశ్వర్యవంతులు కావాలని ఆయన ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

## సీపీఐ ఎమ్మెల్యే కూనంనేనికి సన్మానం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హిమాయత్ నగర్ రాష్ట్ర కార్యాలయంలో సెప్టెంబర్ నెల వేతనం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇప్పించిన సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కాంటాక్ట్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎం.నరసింహ, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా, రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవున బోయిన యాదవ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నూర సంపత్ కుమార్, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ టి.రోహిణి సింధుజ, విష్ణు, ఎన్సీడీ కౌన్సిలర్ జ్యోతి, ఎన్ఆర్సీ కౌన్సిలర్ శైలజ, లోకేష్, సీహెచ్ పృథ్వీరాజ్, వి సంధ్యారాణి, అజ్మత్ పాల్గొన్నారు.

## కొత్తవాడలో అన్నదానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కొత్తవాడ 80 ఫీట్ రోడ్డు శ్రీమాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అన్నదానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు జంగిరాల తిరుపతి, విగ్రహ దాత లక్కరాజు నరేష్, దువ్వల కృష్ణ తేజ, వేమునూరి పవన్, గుడ్డస్ డ్రై ఫ్రూట్స్ ఓనర్ శ్రవణ్ కుమార్, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వానికి ఓరుగల్లు ప్రతీక

## రిటైర్డ్ ఏపీఆర్ఓ గుండవరం విధుమౌళి





**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కళలకు కాణాచిగా ప్రఖ్యాతిగాంచిన ఓరుగల్లు సాంస్కృతిక వారసత్వాన్ని, కళాకారులను ప్రోత్సహించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హనుమకొండ రాంనగర్ కు చెందిన వరసిద్ధి వినాయక భక్తమండలి ప్రతినిధి, రిటైర్డ్ ఏపీఆర్ఓ గుండవరం విధుమౌళి అన్నారు. దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం రాత్రి రాంనగర్ లోని భువనేశ్వరి మాత సన్నిధిలో ప్రసిద్ధ నాట్య గురువు బి.సుధీర్ రావు బృందం అమ్మవారిని స్తుతిస్తూ ప్రదర్శించిన శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. నాట్య రీతులకు అనుగుణంగా కళాకారులు చక్కని ఆహార్యం, అభినయంతో అబ్బుర పరచడమే కాకుండా ప్రధానంగా–మహిషాసుర సంహారం ఇతివృత్తంగా ప్రదర్శించిన చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను పరవశింపజేసి అమ్మవారిని సాక్షాత్కరింపజేసిన భావన కలిగింది. ప్రదర్శన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ బ్రాహ్మణపల్లి మధు శర్మ సుధీర్ రావుకు కళాకారులకు వేద ఆశీర్వచనం చేశారు. తమ ప్రదర్శనలతో నవరాత్రులను సుసంపన్నం చేసిన సుధీర్ రావును వరసిద్ధి వినాయక భక్తమండలి పక్షాన కాలనీవాసులు సముచిత రీతిన సత్కరించి తమ అభినందనలు– కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాడా శ్రీనివాస్ రెడ్డి, అద్దంకి సారంగ చారి, విప్లవ కుమార్ రెడ్డి, ఏ.రవీందర్, టి.సుధాకర్, చాగర్ల శ్రీనివాస్, సారంగపాణి, సత్యనారాయణ, ప్రభాకర్ రావు, రంగన్న, అశోక్ రెడ్డి, సుధాకర్ రావు, తిరుపతి రెడ్డి, కళాకారుల తల్లిదండ్రులు, కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మహిళలకు చీరల పంపిణీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ 26వ డివిజన్ కాశిబుగ్గలో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని అనంతరం మాజీ కార్పొరేటర్ తత్తెర లక్ష్మణ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ స్థానిక మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేందర్, మాజీ కార్పొరేటర్లు దండి దయాసాగర్, జన్ను రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామబాబు రావు, శంకర్, ఎల్లన్న, దాసరి రాజు, బోగా నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి సీపీ అంబర్ కిషోర్ ఝా పూజలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఏడో రోజు సందర్భంగా సరస్వతీ రూపంలో దర్శనమిస్తున్న దేవి మాతను వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా విచ్చేసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పిల్లలకు బుక్స్, పెన్నులు అందజేశారు. సీపీ మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమం చేస్తున్న శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అరుసం సంతోష్ వర్మ, సాయి, మంద నరేష్, సాయి కిరణ్, బోడకుంట్ల సతీష్, కోడిమ్యాల శ్రవణ్, సంగ అఖిల్ రాజ్, ఎలగందుల సాయి, శ్రీరామోజు నాగరాజు, గోరంట్ల వంశీ, నరేందర్, వెలగందుల సందీప్, బోడకుంట్ల రాజు, శరత్, కనుకుంట్ల అనూప్, కమల్, యూత్ సభ్యులు మహిళలు, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతిని చాటిన ఉపాధ్యాయ కుటుంబాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పూర్వ వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న ఇగ్నైటెడ్ మైండ్స్ సంస్థకు చెందిన 26 ఉపాధ్యాయ కుటుంబాలు తెలంగాణ సంస్కృతి గురించి తెలియ చెప్పేందుకు కర్ణాటకలోని ప్రఖ్యాత మురుడేశ్వర దేవాలయంలో స్త్రీ సాధికారత, ప్రకృతి సౌందర్యం, స్త్రీల మధ్య సత్సంబంధాలు, సమాజ స్ఫూర్తిని పెంపొందించేందుకు తెలంగాణ సాంస్కృతిక వారసత్వం తెలిపేలా ఇగ్నైటెడ్ మైండ్స్ మహిళలు బతుకమ్మ ఆటపాటతో సందడి చేశారు. దసరా సెలవులను విజ్ఞాన వినోద మేళవింపులతో గడిపేందుకు తీర ప్రాంత కర్ణాటక, పశ్చిమ కనుమలలోని ఆధ్యాత్మిక ప్రాంతాలు, బీచ్ లు, చక్కని అడవులు, సుందరమైన కొండలు అద్భుతమైన, సూర్యాస్తమాలు జలధారలు, చారిత్రాత్మక వారసత్వ ప్రదేశాలను





చూస్తూ ఆహ్లాదంగా గడిపారు. ఆ ప్రాంత పాఠశాలలను సందర్శిస్తూ, అక్కడి విద్యా విధానాలు, పాఠ్యాంశాలను అధ్యయనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఫా సంస్థ అధ్యక్షుడు రావుల శ్రీధర్, వీర రాఘవులు ప్రోగ్రాం కన్వీనర్స్ గా వ్యవహరించగా వెంగళ మురళి, నర్సింహారావు, రఘు, సందీప్ కుమార్, సదానంద్ ఈశ్వర్, కిరణ్ కుమార్, వాసు, శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, మల్లేశం, యాదగిరి, గోవర్ధన్, వేణు మాధవ్, మహేశ్వర్, శివ రతన్ సింగ్, అశోక్, ధర్మ ప్రకాష్, గడ్డం వెంకన్న, అడ్లూరి వెంకటేశ్వర్లు, పిన్నింటి బాలాజీ రావు, మోహన్ రావులతో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు, ప్రభుత్వానికి వారధి మార్కెట్ కమిటీ

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండేది మార్కెట్ కమిటీ చైర్మన్ పదవని, మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యుడు కేఆర్ నాగరాజు హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు దామెర ఫ్లై ఓవర్ ప్రతిమ క్యాన్సర్ హాస్పటల్ నుండి గుడెప్పాడ్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, ప్రభుత్వానికి అనుసంధానంగా ఉండేది మార్కెట్ కమిటీ చైర్మన్ పదవని, మార్కెట్ కమిటీ రైతులకు మేలు చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ పాలకవర్గం అధికారులు,రైతులతో సమన్వయంగా ముందుకు సాగి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పాలకమండలి విజయవంతంగా సేవలందించి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి త్వరలోనే వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆత్మకూరు వ్యవసాయ కమిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని, ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం అభివృద్ధి చేసుకుందామన్నారు. గతంలో బీఅర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన ప్రజా సమస్యలు తీరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశాడని, కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు తగిన రీతిలో గౌరవం లభిస్తుందన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** చెరువును కాపాడుకోవాల్సిన బాధ్యత, చేప పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ధర్మసాగర్ రిజర్వాయర్ లో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య సంపద పెంచాలని తద్వారా మత్స్య కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జలాశయాలలో నీరు సమృద్ధిగా ఉండడం వల్ల చేప పిల్లల పెంపకానికి అనువైన వాతావరణం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపలను దిగుమతి స్థాయి నుంచి ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదగడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జలాశయాల్లో 45కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసిందని, అందుకోసం రూ.52కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మిక సంఘాలలో సభ్యులైన ప్రతీ ఒక్కరికి రూ.5 లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. దేవాదుల ప్రాజెక్టులో మొట్టమొదటి రిజర్వాయర్ ధర్మసాగర్ రిజర్వాయర్ అని తెలిపారు. ధర్మసాగర్ రిజర్వాయర్ సాగు నీటితో పాటు తాగునీటిని కూడా అందిస్తుందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎవరిన్ని విమర్శలు చేసినా దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలిపారు. రెండేళ్లలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. త్వరలోనే నక్కల తూము ద్వారా ధర్మసాగర్ రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. ప్రకృతి అందాలతో కూడిన ధర్మసాగర్ రిజర్వాయర్, దేవునూర్ గుట్టలను కలిపి ఎకో టూరిజం ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. రిజర్వాయర్ కు నాలుగు వైపులా ఉన్న కాల్వల ద్వారా చేపలు వెళ్లిపోకుండా ఉండడానికి అవసరమైన ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చేపల మార్కెట్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని స్థానిక ఎమ్మార్వో కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, మత్స్య శాఖ అధికారులు, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు సుధాకర్, డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కులస్తులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లిటరరీ ఫెస్టివల్-2024 గ్రాండ్ సక్సెస్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ హంటర్ రోడ్డులో మంగళవారం నిర్వహించిన బీసీ లిటరరీ ఫెస్టివల్-2024 గ్రాండ్ సక్సెస్ అయ్యింది. బీసీ రైటర్స్ వింగ్ ఆధ్వర్యంలో మంగళవారం హంటర్ రోడ్డులో గల సత్యం ఏసీ కన్వెన్షన్ హాల్ లో జరిగిన బీసీ లిటరరీ ఫెస్టివల్ -2024 కు భారీ స్పందన లభించింది. సమగ్ర కుల, జన గణన జరపాలని సంతకాల సేకరణ తోటి మూడు గంటలకు ప్రారంభమైన ఈ లిటరరీ ఫెస్టివల్ కార్యక్రమం ఘుర్ ఘుర్ పూలేబిఇంటింటికి పూలే అనే కార్యక్రమం తోటి మొదలై ఆట పాట మాట ఉపన్యాసాలు బీసీల జీవితాలకు సంబంధించి విభిన్న రంగాల్లో బీసీల స్థితిగతుల పైన సుదీర్ఘ చర్చ జరిగింది. బీసీ రైటర్స్ వింగ్ ఆధ్వర్యంలో 2017 నుంచి నిర్వహిస్తున్న బీసీ లిటరరీ ఫెస్టివల్ రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించ తలపెట్టి 2017లో వరంగల్ లో, 2019లో హైదారాబాద్ లో జరిపామని, 2021, 2023 లో కరోనా వల్ల ఈ లిటరరీ ఫెస్టివల్ ను నిర్వహించలేకపోయామని బీసీ రైటర్స్ వింగ్ ఫౌండర్ ప్రెసిడెంట్ డా. చింతం ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. 2021, 2023 రెండు ఫెస్ట్ లు కలిపి ఈసారి వరంగల్ లో నిర్వహించామని ఆయన తెలిపారు. బీసీ జీవితాలు, బీసీ సాహిత్యం, బీసీ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అంశాల మీద కృషి చేస్తున్న వారికి ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి ఐదుగురు విశిష్ట వ్యక్తులకు బీసీ మహానుభావుల పేరిట అవార్డులు ప్రకటించడం ఆనవాయితీగా వస్తోందని ఆయన అన్నారు. బీసీ రైటర్స్ వింగ్ జీవిత సాఫల్య పురస్కారంబి2021బిఆచార్య కూరపాటి వెంకట నారాయణకు రాగా, ఛత్రపతి సాహు మహారాజ్ సామాజిక పురస్కారంబి2021బిశ్రీరాం విజయ్ పాల్, బీసీ రైటర్స్ వింగ్ స్టేట్ లిటరరీ అవార్డబి2021బిఅన్నవరం దేవేందర్, మహాత్మా జ్యోతీభా పూలే సాంస్కృతిక పురస్కారంబి2021బిప్రభంజన్ యాదవ్, సావిత్రీ భాయి పూలే క్రాంతి జ్యోతి పురస్కారంబి 2021బిజ్వలిత, బీసీ లిటరరీ ఫెస్టివల్-4 బీసీ రైటర్స్ వింగ్ జీవిత సాఫల్య పురస్కారం-2023 ఆచార్య ననుమాసస్వామి, ఛత్రపతి సాహు మహారాజ్ సామాజిక పురస్కారం-2023 ఏదునూరి రాజమౌళి, బీసీ రైటర్స్ వింగ్ స్టేట్ లిటరరీ అవార్డ్-2023 డా.బాణాల శ్రీనివాసరావు, మహాత్మా జ్యోతీభా పూలే సాంస్కృతిక పురస్కారం-2023-తాడిశెట్టి క్రాంతి కుమార్, సావిత్రీ భాయి పూలే క్రాంతి జ్యోతి పురస్కారం-2023 ఆచార్య ఏటూరు జ్యోతి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు వినయ్ భాస్కర్, బండి పుల్లయ్య, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, తిప్పిరి శెట్టి శ్రీనివాస్, లక్కరసు ప్రభాకర్ వర్మ, సోమ రామ్మూర్తి, సోమిరెడ్డి అంజన్ రావు, డాక్టర్ తిరునహరి శేషు, కేతే విజయకుమార్, బొలిశెట్టి రంగన్న, సాయిని నరేందర్, రాజేష్ ఖన్నా, నేటి ధాత్రి మధు, దేశభక్తుల రాకేష్, సుందర్ రాం, తరుణ్ మణి, అచ్చ విక్రమ్ వర్మ, విప్పనపల్లి రవి కుమార్, వనపర్తి ధర్మరాజు, డాక్టర్ నలిమెల భాస్కర్, దారం జనార్ధన్, చింతం రాజేశ్వర్, డాక్టర్ జిలకర శ్రీనివాస్, క్రీడల ప్రసాద్, ధర్మపురి రామారావు, ముంజాల భిక్షపతి, అన్నవరం దేవేందర్, బూర్ల వెంకటేశ్వర్లు, తాటికొండ సద్గుణ, నాంపల్లి సుజాత, చింతం నాగరాజు, వడ్డే శివప్రసాద్, రేనా ఈశ్వరయ్య, బొట్టు విజయ రాణి, దేవికా దేవి, అరుణ్ పాల్గొన్నారు.

## నరకాసుర వధ ఉత్సవాలకు సదుపాయాలు కల్పించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈ నెల 30న ఉర్సు గుట్ట కుడా ప్రాంగణంలో జరుగు నరకాసుర వధ ఉత్సవాలకు వచ్చు ప్రజలకు సదుపాయాలను మహానగరపాలక సంస్థ ద్వారా సమకూర్చుటకు తగు చొరవ తీసుకోవాలని నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో మహానగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు పూల మొక్కను బహూకరించి వినతిపత్రం అందజేశారు. దైవిక కార్యక్రమానికి దాదాపు 20,000 మంది విచ్చేస్తారని, నరకాసుర వధ రోజున పెద్ద ఎత్తున విద్యుత్ అలంకరణ, ఆధునిక మైక్ సౌండ్ సిస్టంతో పాటు ఇతర సదుపాయాలు సమకూర్చాలన్నారు. కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వినతిపత్రంపై స్పందిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి రామ్మూర్తి, వనం కుమార్ స్వామి, మరుపల్ల గౌతమ్, దూడ కొమురెల్లి, అన్న కుమార్ స్వామి ఉన్నారు.

## అమెరికాలో బతుకమ్మ సంబరాలు



**వరంగల్ వాయిస్, అమెరికా :** అమెరికన్ రాయల్ ప్యాలెస్ పినిక్స్ హరి జోన్ లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో 3000 మంది మహిళామణులు తెలుగింటి ఆడపడుచులు పాల్గొన్నారు. గ్రూప్ వారీగా ఎత్తైన బతుకమ్మలను తయారుచేసి పోటీల్లో పాల్గొన్నారు. త్రిపుర సుందరి బతుకమ్మ గ్రూప్ వారికి ప్రథమ బహుమతి లభించగా తెలుగు అసోసియేషన్ కమిటీ సభ్యులు బహుమతి అందజేశారు. కమిటీ బాధ్యులు మాట్లాడుతూ మన తెలుగు సంప్రదాయాన్ని అమెరికాలో చాటేందుకు మేము ప్రతి సంవత్సరం ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# నేరాల అదుపుకు ప్రజల భాగస్వామ్యం ముఖ్యం



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో ప్రజలు అందరు కూడా భాగస్వామ్యం కావాలని, తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని , జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి. భాస్కర్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ బస్టాండ్ లో దాదాపు 100 మంది ప్రయాణికులుకు సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాల పట్ల అవగాహన కల్పించారు. ప్రయాణికులుకు ఈవ్ టీజింగ్ గురించి, బస్సు లో ప్రయాణిచ్చేటప్పుడు ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని, టీ-సేఫ్ ఆప్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, టీ-సేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930కి ఫిర్యాదు చేయాలన్నారు. అన్నోన్ నెంబర్స్ నుంచి మహిళలకు ఇబ్బందులుకు గుర్రైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 కి ఫిర్యాదు చేసినవారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి.భాస్కర్, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ, స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్ సీఐ వేణు ఆధ్వర్యంలో ఎస్సై భాగ్యలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ ఏకంబ్రం. కానిస్టేబుల్ రఘు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చండీహోమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 7వ రోజు హనుమకొండ శ్రీ వేయి స్థంభాల దేవాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని నీలిమా రాజేందర్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీ రుద్రేశ్వరస్వామి వారికీ సతీసమేతంగా అభిషేకం చేశారు. దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం లోక కళ్యాణార్థం ఆలయ సన్నిధిలో గణపతి నవగ్రహ, రుద్ర, మహా, మంగళ్య, చండీ హోమం నిర్వహించారు.

## గ్రామీణ వైద్యుడికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని చౌటుపర్తి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ బిట్ల సత్యం కుమారుడు సునీల్ (సన్నీ) గత ఆదివారం ఆత్మహత్య చేసుకుని మరణించగా.. ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. మండల కమిటీ తరపున రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి మార్త సురేష్, స్థానిక వైద్యులు అడికిచెర్ల అశోక్, కడారి ధనుంజయ్, కుసుమ రతీష్, స్థానిక ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన హోంగార్డ్ కుమార్తె



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎంటీ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న గుంటికంటి కుమారస్వామి కుమార్తె వర్షిత కన్వీనర్ కోటాలో స్థానిక హంటర్ రోడ్డులోని కొలంబో వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ లో సీటు సాధించింది. ఈ సందర్భంగా ఎంబీబీఎస్ సీటు సాధించిన హోంగార్డ్ కుమార్తెను వరంగల్ పోలీస్ కమిషనర్ పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు ఉన్న పిల్లలు చదువుల పట్ల అశ్రద్ధ వహించవద్దని, వారిని ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సాహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## ఘనంగా చండీ హోమం



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** వరంగల్ కాశీబుగ్గ రంగనాథ స్వామి దేవాలయంలో బుధవారం దేవి నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి సుల్తానా సమ్మక్క కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# యానిమల్‌తో ప్రశంసలు .. విమర్శలూ ఎదుర్కొన్నా

## నటి తృప్తి డిమ్రి వెల్లడి

యానిమల్' మూవీతో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్ననటి త్రిప్తి డిమ్రి ఆ సినిమా తర్వాత ఆమెకు బాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కాయి. తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. 'యానిమల్' తర్వాత తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడారు. ఆ సినిమా వల్ల ఫేమ్ మాత్రమే కాదు విపరీతమైన విమర్శలు చూశానని అన్నారు.

యానిమల్' విడుదలయ్యాక ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. జోయాగా యాక్ట్ చేసినందుకు నన్ను చాలామంది తిట్టారు. సోషల్‌మీడియా వేదికగా పలువురు నెటిజన్లు అసభ్యంగా ట్రోల్ చేశారు. వాటిని ఎలా తట్టుకోవాలో అర్థం కాలేదు. అలాంటి విమర్శలు ఎదుర్కొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఎంతో బాధపడ్డా. మానసికంగా ఆవేదనకు గురయ్యా. దానినుంచి బయటకు రావడం కోసం మూడు రోజుల పాటు ఏడుస్తూనే ఉన్నా. దానివల్ల బాధ కాస్త తగ్గింది. మనసు శాంతించింది. ఆ సమయంలో నా సోదరి ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. నువ్వు ఏం చేశావో నీకు తెలుసు. కాబట్టి ఇతరుల మాటలు పట్టించుకోకు అని ధైర్యం చెప్పిందని తెలిపారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యానిమల్'. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. జోయాగా అలరించారు త్రిప్తి డిమ్రి. కథలో భాగంగా ఆమెపై కొన్ని ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించారు. ఆ సీన్స్‌పై పలువురు అభ్యంతరం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత త్రిప్తికి దేశవ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. 'నేషనల్ క్రష్' అని ట్యాగ్ ఇచ్చారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమపై గతంలో ఓ సందర్భంలో మాట్లాడారామె. 'బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. 'లైలా మజ్ను' తర్వాత నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారని చెప్పారు.





## త్వరలోనే బాహుబలి పెళ్లి...!

టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. పెండ్లిపై నెలకొన్న ట్విస్ట్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుంని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి.



## ఫీమేల్ లీడ్ రోల్‌గా సంయుక్త ..

### క్లాప్ కొట్టిన నటుడు దగ్గుబాటి రానా

భీమ్లా నాయక్' సినిమాలో పవన్ కళ్యాణ్, నిత్యా మీనన్ ఒక జంటగా నటిస్తే.. మరో జంటగా రానా దగ్గుబాటి, సంయుక్త నటించారు. ఈ సినిమాలో నిత్యామీనన్ పాత్రకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అంతే ప్రాముఖ్యత సంయుక్త పాత్రకు కూడా ఉంటుంది. ఆ పాత్రలు వారిద్దరికీ మంచి పేరునే తెచ్చిపెట్టాయి. ఇక ఇప్పటి వరకు హీరోల పక్కన నటిస్తూ సక్సెస్ అందుకుంటున్న సంయుక్త తొలిసారి ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్‌తో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్న చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమవగా.. ఈ సినిమాకు క్లాప్‌ను 'భీమ్లా నాయక్'లో తనకు భర్తగా నటించిన రానా దగ్గుబాటి కొట్టారు. ఈ సినిమా వరుస బ్లాక్‌బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్న టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సంయుక్తనే సమర్పిస్తోంది. బుధవారం రామానాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.



## ట్రైలర్ విడుదల

టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, గొర్రె పురాణం అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' సినిమాకు సందీప్‌రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే.. ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు(సుహాస్) తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఈ కాలంలో పిల్లలను పెంచడం కష్టమని పిల్లలు వద్దనుకుంటున్నా సుహాస్‌కు సడన్‌గా తన భర్య గర్భవతి అంటూ షాక్ ఇస్తుంది. అయితే తాను వాడిన కండోమ్ వలనే ఇలా అయ్యిందంటూ నాసిరకం కండోమ్‌లను సప్లయ్ చేస్తున్న కంపెనీపై కేసు పెడతాడు. అయితే ఈ కేసు సుహాస్ జీవితంలో ఎలాంటి మలుపు తీసుకుంది. చివరకు తాను కండోమ్ కంపెనీపై పెట్టిన కేసు గెలిచాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో సుహాస్‌తో పాటు, సంగీత్, వెన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# సరస్వతీమాతగా అమ్మవారు

**ఏడో రోజుకు చేరిన శరన్నవరాత్ర మహోత్సవాలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు బుధవారం ఏడో రోజుకు చేరుకున్నాయి. సరస్వతీ మాతగా అలంకరింపబడిన అమ్మవారి దర్శనంతో సాధకుడికి సకల విద్యలు సమకూరుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు అమ్మవారి శరీరాన్ని రథంతో పోలుస్తారు. రథసేవలో సేవింపబడుతున్న అమ్మవారి రథాన్ని లాగితే ఈ జీవన రథం అనేది బాగా సాగుతుందని నమ్మకం. అందుకు అనేకమంది భక్తులు పోటీపడుతూ రథాన్ని లాగారు. నవరాత్ర కల్పాన్ననుసరించి కాళరాత్రి, రక్త బీజహా దుర్గా క్రమంలో అమ్మవారికి పూజారాధనలు జరిపారు. రేపు మహాష్టమి (దుర్గాష్టమి) భద్రకాళి అమ్మవారి జన్మోత్సవం. ఆదిపరాశక్తి భద్రకాళిగా కోటి యోగిని గణములతో ప్రాదుర్భావం చెందిన రోజు. బతుకమ్మ కూడా దుర్గాష్టమినాడే జన్మించిందని ఆనాడే చద్దులు చేయడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఈరోజు ఆలయాన్ని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులు సందర్శించారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. భద్రకాళి భక్త సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ప్రసాద వితరణ జరిపించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి తెలిపారు.

# పత్తి కొనుగోళ్లు ప్రారంభించండి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** పత్తి కొనుగోళ్ల విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జిల్లా మార్కెట్ అధికారి కె.సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతోపాటు అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ్ దేవా, జిల్లా ట్రాన్సపోర్ట్ అధికారి జైపాల్ రెడ్డి, వివిధ రైతు సంఘ నాయకులు, కాటన్ ఛాంబర్ బాద్యులు వీర రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతుకు నష్టం జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

## ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం వద్దు..

జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో బుధవారం వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న ధాన్యం ఎలా గుర్తించాలి అనే దానిపై అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్టులు డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ వెంకన్నలతో సంబంధిత శాఖల అధికారులు, ఏవోలు, ఏఈఓలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదరపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డీఆర్డీఓ కౌసల్య దేవి, డీఎంఓ సురేఖ, డీసీఓ నీరజ, డీసీఎస్ఓ ఉమారాణి, డీఎం సివిల్ సప్లై సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు జిల్లాలో 203 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అయితే ధాన్యాన్ని గుర్తించడంలో నాణ్యత ప్రమాణాలు పాటించే దిశలో నైపుణ్యం కలిగిన అగ్రికల్చర్ యూనివర్సిటీ సైంటిస్ట్ లచే ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పలు సందేహాలను నివృత్తి చేసుకోవాలని, వారి సూచనలు సలహాలు సంబంధిత ఏవోలు ఏఈవోలు పాటించవలసిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

**వేలాదిగా తరలి రానున్న సందర్శకులు**

**ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు**

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ప్రతి ఏడు మాదిరిగానే ఉర్సు గుట్ట శ్రీ రంగలీలా మైదానంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు ప్రకటించారు. బుధవారం కరీమాబాద్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడు 70 అడుగుల భారీ రావణాసుర విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా ప్రజా ప్రతినిధులందరినీ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడిది మదుసూదన్, కోశాధికారి మండా వెంకన్న గౌడ్, సహాయ కోశాధికారి వెలిదె శివమూర్తి, ఉపాధ్యక్షులు గొనె రాంప్రసాద్, నాగపురి రంజిత్ గౌడ్, పోగాకు సందీప్, దామెరకొండ వెంకటేశ్వర్లు, కార్యదర్శులు బజ్జూరి వాసు, పూదరి అజయ్, బత్తిని అఖిల్ గౌడ్, నాగపురి అశోక్, మహేశ్, బొల్లం రాజు, బొల్లం మధు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా తౌటం సంతోష్ జన్మదిన వేడుకలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారతీయ జనతా పార్టీ యువనేత, ప్రముఖ షటిల్ క్రీడాకారుడు తౌటం సంతోష్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం జేఎన్ఐఎస్ స్టేడియంలో టీబీఏ కోశాధికారి గడ్డం కేశవమూర్తి, షటిల్ కోచ్ కూరపాటి రమేష్ ఆధ్వర్యంలో సంతోష్ 44వ జన్మదిన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తోటి క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొలుగూరి ప్రభాకర్ రావు, సుద్దాల సంపత్, పోరిక విజయ్ కుమార్, వైవి రాజేందర్, కొత్తగట్టు సుధాకర్, పూజారి విజయ్ కుమార్, కోమాకుల మధుకర్, పీచు రాజిరెడ్డి, జి.దేవేందర్ రెడ్డి, తమ్మడపల్లి రాజు, చోల్లేటి సంపత్, వీసం మహేందర్ రెడ్డి, చల్లా రాజు, వేణు సుమన్, జి.కృష్ణ , విపిన్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు గడ్డం కేశవమూర్తి మిగతా షటిల్ క్రీడాకారులంతా కలిసి సంతోష్ ను ఘనంగా సన్మానించారు. అలాగే ఎంఎస్ రెడ్డి కాంప్లెక్స్ లో కూడా పలువురు తౌటమ్ సంతోష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పూల బోకేలతో సత్కరించారు.

# సద్దుల బతుకమ్మను ఆనందంగా జరుపుకోవాలి

**శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సురేఖ**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, అస్తిత్వానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అక్టోబర్ 10న నిర్వహించుకోనున్న సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మంత్రి సురేఖ తెలంగాణ ఆడపడుచులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రంగు రంగుల పూల రూపంలోని ప్రకృతి పట్ల ఆరాధనను, స్త్రీ శక్తిని కొలిచే పండుగగా బతుకమ్మ పండుగకు తెలంగాణ సంస్కృతిలో విశిష్ట స్థానమున్నదన్నారు. ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి మొదలు యావత్ తెలంగాణ పూలవనాన్ని తలపించేలా బతుకమ్మలతో కొత్త కళను సంతరించుకున్నదని మంత్రి సురేఖ అన్నారు. చారిత్రకంగా బృహదమ్మ(పార్వతి దేవి) పేరు మీదుగా బతుకమ్మ పండుగ సంప్రదాయంగా స్థిరపడిందని మంత్రి సురేఖ తెలిపారు. భూమాతతో, జల సంపదతో మానవ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఒక సంబరంగా వేడుకలను జరుపుకోవడమే బతుకమ్మ పండుగ పరమార్థమని మంత్రి సురేఖ అన్నారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఇంజనీరింగ్ సంబంధిత నిర్మాణ పనుల్లో నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే సూచించారు. పనులు పూర్తయి బిల్లుల చెల్లింపు కోసం సిద్ధంగా ఉన్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ హంటర్ రోడ్ లోని దుర్గ దేవి కాలనీ, ప్రశాంత నగర్ కాలనీ, ఫేజ్–3 లోటస్ కాలనీ, యాదవ నగర్ ప్రాంతంలో నిర్మిత రోడ్ ను కొలతలు వేసి పరిశీలించారు. వంగపహాడ్ లో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ ప్రాంతంలో స్థంభంపల్లి, గాడిపెల్లి, నక్కలపెల్లి, శంభునిపేట్, రంగశాయిపేట్ ప్రాంతాల్లో పర్యటించి కొలతలు వేసి డ్రైన్ లు సీసీ రోడ్ ల పొడవు, వెడల్పులతో పాటు నాణ్యతను ఎంబీ బుక్ తో సరిపోల్చి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇంచార్జి ఈఈ సంతోష్ బాబు, డీఈలు అజ్మీరా శ్రీకాంత్, రవి కిరణ్, శానిటరీ సూపర్ వైజర్లు భాస్కర్, నరేందర్, ఏఈలు రాగి శ్రీకాంత్, మేనక, శానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com